పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 21, 2019.

సమస్యల పరిష్కార వేదిక స్పందన అర్జీల పరిష్కారంలో జిల్లా 91.22 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నట్టు కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలక్టరు తన కార్యాలయం నుండి జాయింటు కలక్టరు జి.లక్ష్మీశతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారం బాగా చేస్తున్నప్పటికీ అర్జీదారుల సంతృప్తి కూడా అదే స్థాయిలో వుండాలన్నారు.

వైఎస్సార్ రైతు భరోసాకి సంబంధించి ఇంకా రైతు ఖాతాతో ప్రజాసాధికారక సర్వేతో నమోదు కాని డేటాను అప్‌డేట్ చేయాలని ఆర్డీవోలకు, తహశీల్దార్లకు కలక్టరు పలు సూచనలు చేశారు. సర్వే కోసం వచ్చిన రైతులకు వారి డేటాను నమోదు చేసే విధంగా సిబ్బందిని సిద్ధంగా వుంచాలన్నారు.

ఎలక్షన్ ప్యూరిఫికేషన్ ప్రోగ్రామ్‌ను వేగవంతం చేయాలని నిర్దేశించిన తేదీలలో పూర్తి చేయాలని తహశీల్దార్లకు కలక్టరు ఆదేశించారు. అవసరమైతే గ్రామ సచివాలయంలో సిబ్బంది సేవలను వినియోగించాలన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ నిర్మాణాల కోసం చేపట్టే ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని వాటి నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీరాజ్ ఇంజినీర్లకు కలక్టరు ఆదేశించారు. సచివాలయాల్లో నియమితులైన సిబ్బంది హాజరు ప్రతిరోజు నమోదు చేయాలని గ్రామాల్లో జరిగే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలన్నారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు వినియోగంలోనికి తీసుకొచ్చే విధంగా ఎంపిడివోలు తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఈ కేంద్రాలు పనిచేసే విధంగా మార్గదర్శకాలు జారీ చేసి వున్నందున తదనుగుణంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలన్నారు. ఇప్పటికే ఈ కేంద్రాలు వినియోగించడానికి కొనుగోలు చేసిన పనిముట్లను వినియోగంలోనికి తేవాలన్నారు. అదే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలోను ఫాగింగ్ మిషన్లు కొనుగోలు చేయాలన్నారు. నెల రోజుల్లో వీటిని వినియోగించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలక్టరు పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో ప్రగతిలేని ఫీల్డ్ అసిస్టెంట్లను అవసరమైతే తొలగించాలని కలక్టరు డ్వామా అధికారులకు ఆదేశించారు.

జాయింటు కలక్టరు లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేదని ప్రభుత్వ సంస్థలకు సరిపడంత ఇసుక వినియోగించుకొనే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో రోజుకు 17 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ప్రస్తుతం తీస్తున్నామని దీనిని 50 వేల క్యూబిక్ మీటర్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఉగాదినాటికి గృహనిర్మాణాల కోసం పట్టాల పంపిణీలో భాగంగా అవసరమైన భూమిని సేకరించడానికి స్థానికుల సహకారం తీసుకోవాలని తహశీల్దార్లకు జేసీ సూచించారు. గ్రామాల వారీగా ఏ గ్రామానికి ఎంత భూమి కావాలన్నది సత్వరం అందించాలని తహశీల్దార్లకు జేసీ ఆదేశించారు.

జిల్లాలో బాణసంచా తయారీ యూనిట్లపై కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని దీపావళిలో బాణసంచా అమ్మే దుకాణాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఉండే విధంగా తహశీల్దార్లు పర్యవేక్షించాలన్నారు. షాపుకు షాపుకు మధ్యన మూడు మీటర్లు ఎదురెదురుగా షాపుల్లో ఆరు మీటర్ల దూరం ఉండే విధంగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. నివాస ప్రాంతాల్లో, అనుమతులు లేని చోట్ల బాణసంచా విక్రయించే దుకాణాలను ఎట్టి పరిస్థితులలోను అనుమతించకూడదని జాయింటు కలక్టరు ఆర్డీవోలకు, తహశీల్దార్లకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జేసీ-2 జి.రాజకుమారి, డిఆర్వో సిహెచ్.సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)